ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 47 | శనివారం 15-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## రైతులకు కేంద్రం శుభవార్త

**19వ విడత కిసాన్ నిధుల విడుదల**

**24వ తేదీన రైతుల ఖాతాల్లోకి జమ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 19వ విడత పీఎం కిసాన్ నిధుల విడుదల తేదీని ఖరారు చేసింది. ఫిబ్రవరి 24వ తేదీన రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమ చేస్తామని వెల్లడించింది. ఫిబ్రవరి 24వ తేదీన ప్రధాని మోడీ బీహార్‌లోని భాగల్పూర్‌లో పర్యటిస్తారని.. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేస్తారని కేంద్ర ప్రభుత్వ తెలిపింది. అలాగే.. బీహార్‌లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం భాగల్పూర్‌లో ఏర్పాటు చేసే సభలో పాల్గొని మోడీ ప్రసంగిస్తారు. పీఎం కిసాన్ నిధుల కోసం ఎదురు చూస్తోన్న రైతులకు ఇది ఒక శుభవార్త అనే చెప్పాలి. కాగా, దేశంలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక సహాయం చేయడం కోసం 2019లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున మొత్తం మూడు విడతల్లో ఏడాదికి రూ.6 ఆర్థిక సహాయం అందజేస్తోంది.

ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతిలో రైతులకు ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేస్తోంది. ఇందులో భాగంగానే.. 2024, అక్టోబర్ 5న 18వ విడత పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 24న 19 విడత నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది.

# ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

**కులగణన సర్వేపై బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం**

**జనగణను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు**

**రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన**

**గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిఎం రేవంత్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష‘ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

**డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి**

**గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం**



**సంగారెడ్డి,ఫిబ్రవరి14:** గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జంగ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జంగ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బందు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

**రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా**

**నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,ఫిబ్రవరి14:** తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశు పోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

**- ఎఫ్ 35 లైటెనింగ్ యుద్ధ విమానాల విక్రయం - మోడీ సమక్షంలో ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్**

**వాషింగ్టన్,ఫిబ్రవరి14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం ‘ అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.

# బిజెపిలో ఇమడలేక పోతున్నా

**సొంత పార్టీతోనే పోరాడాల్సిన ఆగత్యం**

**అవసరం లేదని చెబితే పార్టీని వీడుతా**

**గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి14:** బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు. '2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు..

వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు' అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది.

## మీ త్యాగాలను మరువలేం - వీర జవాన్లకు డఫోడిల్స్

# సి.బి.ఎస్.ఈ పాఠశాలలో ఘన నివాళులు

**దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు వెళ్లాలని అంటూ యువతకు పిలుపు..!**

**వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటున్న పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**






**తొలిసమయం నర్సంపేట 14**
పుల్వామా దాడిలో వీర మరణం పొందిన అమర జవాన్ల త్యాగాలను మరువలేం అంటు డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో పుల్వామా అమరవీరుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటు ముందుగా పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన 42 మంది అమర జవాన్ల ఫోటోలకు పూలమాలవేసి వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..పుల్వామా ఘటన 14 ఫిబ్రవరి 2019లో జరిగిందని ఈ ఘటనలో మన దేశానికి చెందిన ఆర్మీ జవాన్లు వీరమరణం పొందారని మాతృభూమి రక్షణ కోసం రాత్రనకా, పగలనకా కష్టపడుతున్న వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటూ యువత వారిని ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు వెళ్లాలని అంటూ విద్యార్థులకు పుల్వామా ఘటన గురించి వివరించారు.

ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బుర్ధారం శ్రీ జ్వాలా లక్ష్మీ నృసింహస్వామి గుడిని సందర్శించిన

# మహా చండీ ఉపాసకులు డాక్టర్ హరి క్రిష్ణ

**గుడికి సంబంధించి పలు సూచనలు చేసిన మహా చండీ ఉపాసకులు**







**తొలి సమయం డెస్క్ ఫిబ్రవరి14:**
భద్రాద్రి కొత్తగూడెం కరకగూడెం మండల పరిధిలోని బుద్ధారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి గుడిని మహాచండి ఉపాసకులు డాక్టర్ హరికృష్ణ జి సందర్శించి గుడి శాస్త్రీయతపై పలు సూచనలు ఇచ్చారు. గుడికి వెళ్లే దారిలో కాళికామాతకు, దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు తర్వాత శ్రీ జ్వాల లక్ష్మి నృసింహస్వామి గర్భ గుడికి వెళ్లే దారిలో బాల గణపతి విగ్రహాన్ని పున ప్రతిష్ట చేయాలని సూచన చేశారు. గుడి ధ్వజస్తంభం శాస్త్రీయయతకు సంబంధించి సమాలోచన చేశారు, ధ్వజస్తంభమును పునర్ ప్రతిష్టాపన ప్రదేశాన్ని శాస్త్రియత అదారాలతో మార్కింగ్ చేశారు ఈ కార్యక్రమంలో గుడి పూజారి పూల బోయిన రవితేజ పూల బోయిన శంకరయ్య. కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ. చుంచు ఆదిలక్ష్మి, ఆదార్ సొసైటీ మెట్ల పాపయ్య. మెట్ల నీరజ,బండ వెంకటేశ్వరరావు చుంచు సంతోష్ సమ్మక్క దీక్ష బాలుడు. తదితరులు పాల్గొన్నారు

# 2కె రన్ ప్రారంభించిన డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 14**
286 శ్రీ శ్రీ సంత్ సేవాలల్ మహరాజ్ జయంతి వేడుకలలో గిరిజన విద్యార్థులను మమేకం చేస్తూ ఉస్మానియా %చీజజ% గేట్ నుండి ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. నేటి భావితరాలకు మనం వేసే ప్రతి అడుగు స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆయురారోగ్యాలతో ఫిట్ ఇండియా లో భాగస్వాములు కావాలని డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.శ్రీ శ్రీ సంత్ సేవాలల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొందాం..జయంతి స్ఫూర్తిని చాటుదాం అంటూ డాక్టర్ రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్,ప్రముఖులు,గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్,వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహాన్,నాయకులు సుబ్బు నాయక్,రమేష్ రాథోడ్,ప్రవీణ్ నాయక్,హన్మంతు నాయక్, విజయ్ నాయక్,విద్యార్థి జెఎసి నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తీక్

## సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 14 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా చీకటి కార్తీక్ ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, దీపాదాస్ మున్షి, మంత్రి కొండా సురేఖ తదితరుల సమక్షంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జక్కిడి శివచరణ్ రెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా చీకటి కార్తీక్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది అనేక ఉన్నత పదవుల్లోకి వచ్చారని, రాబోయే రోజుల్లో పని చేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా పదవి భాద్యతలు చేపట్టిన చీకటి కార్తీక్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## చిరుమళ్ల సమ్మక్క జాతర కమిటీచే తొలి సమయంకు జ్ఞాపిక బహూకరణ

## అయోధ్య రామయ్య మల్టి టాలెంటెడ్

**కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ**



**తొలిసమయం డెస్క్14:**
తొలి సమయం దిన పత్రిక చీఫ్ ఎడిటర్ వి.అయోధ్య రామయ్య కు సమ్మక్క సారక్క తల్లుల జ్ఞాపికను జాతర కార్యనిర్వహణ కమిటీ వారు బహూకరించారు ఈ సందర్భంగా కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ... జాతర కవరేజ్ మాత్రమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడ అద్భుతంగా సహకరించారని అన్నారు,అయోధ్య రామయ్య మల్టిటాలెంటెడ్ అన్నారు ఈ కార్యక్రమం లో చందా బిక్ష పతి ఇతరులు పాల్గొన్నారు.


## దుర్గమ్మ పండుగ వేడుకలు పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 14**
రాయపర్తి మండలం మైలారం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు మాట్లాడుతూ ఇవి సమాజంలో అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు అలాగే గ్రామాల అభివృద్ధికి వసతుల కల్పనకు ప్రాధాన్యదిస్తున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు

## తొర్రూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 14**



తొర్రూరు సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు మరియు తొర్రూర్ పట్టణం కు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ చలపతిరావు ప్రకటనలు తెలిపారు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున ప్రజలు సహకరించాలని కోరారు

### రామచంద్రనాయక్ సహకారంతో

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మండల అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 14**
దంతాలపల్లి మండలం రేపోనీ గ్రామంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసి తోరూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ పంపిణీ చేశాడు. కోణం బుచ్చయ్యకు 35000రూ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాధులింగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సాయి రెడ్డి, తండా రాములు, ఏరుకొండ ఏకన్నా, గుర్రాల లింగన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జయరాజు, అనంతుల రామయ్య, శ్రీను, వీరన్న, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల గట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా

# రెండు రోజులు ప్రభుత్వ సెలవులుగా ప్రకటించాలి

**అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**




**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి, 14:**
రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దురాజ్ ప ల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈరోజు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొల్ల గట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని, దాదాపు 1,000 సంవత్సరాలకు పైగా జాతర నడుస్తున్నట్లు, నాటి కళ్యాణి చాళుక్యులు 11 వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మ ను శక్తి రూపిణి గా భావించి ఉంద్ర కొండపై రెండు గుడులను కట్టి జంతుబలి తో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుంది. ఈ జాతర కార్యక్రమానికి యాదవులు కురుమలే కాకుండా నాలుగు ఐదు రాష్ట్రాల నుండి అనేక సంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు 70 లక్షల మంది కి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

అన్ని ఏర్పాట్లు మొదటి నుంచి భారీ ఎత్తున చేపట్టారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ జాతర రాష్ట్ర పండుగగా గుర్తింపు నోచుకోకపోవడం దురదృష్టకరమని, ఈ విషయమై ప్రతి అధికారిని ప్రజాప్రతినిధుల్ని కోరడం విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఈ పండుగను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రకటించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేదు ఈ విధంగా యాదవులు బ్రహ్మాండంగా జరిపేసదర్ పండుగను, ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషదాయకమని, అదేవిధంగా గొల్లగట్టు లింగమంతుల జాతర మాఘమాసపు పౌర్ణమి నుండి ఐదు రోజులు పాటు జరుగుతుందని, రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు జాల శ్రీను యాదవ్ జక్కుల బ్రహ్మయ్య సత్తి చిట్టిబాబు కేత బోయిన రాంబాబు మేకల అశోక్ , చిన్న పోయిన సత్యం చిన్నబోయిన కృష్ణ కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు మంద నాగేశ్వరరావు చింతల వెంకయ్య ఎర్రగడ్డ రామచంద్రయ్య మేకల మహేష్,లాల్ కృష్ణ మలాదివెంకన్న మల్లాది లింగన్న తదితరులు పాల్గొన్నారు

# ఛాంపియన్షిప్ సాధించిన దీక్షిత్ ని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్

**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 14 :**
హైదరాబాద్ రామంతాపూర్ లోని జేన్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ జరిగిన స్టేట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రుద్రంపూర్ పాలిటెక్నిక్ లో ప్రథమ సంవత్సరం చదువుతున్న జరుపుల దీక్షిత్ అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొని 100మి, 200మి లాంగ్ జంప్ లో మూడు బంగారు పతకాలు డిస్కస్ త్రో లో, 400 మి లో రెండు రజత పతకాలు సాధించి ఛాంపియన్షిప్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పతాకాలు అందించి అభినందిస్తూ క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఓ సుధాకర్ రావు, జాతీయ క్రీడాకారులు ఎండి బాబ్జి, అమిత్, కోచ్ డి. సుష్మ భాయ్, మల్లికార్జున్ రావు న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, వేణు, నరేష్



అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా జరిగిన సమ్మక్క కళ్యాణం

**కోయత్తూర్ సంప్రదాయాల తో అత్యంత సంబురాలతో పూర్తి అయిన సమ్మక్క కళ్యాణ మహొత్సవం.**

**డోలి డమరుకం అక్కుమ్ శంఖం శబ్దాలు, మొతలతో కొన సాగిన లోకళ్యాణ మాత సమ్మక్క కళ్యాణ మహొత్సవం**





**తొలి సమయం డెస్క్ 14**
చిరుమళ్ల లో ఆదివాసి కోయత్తుర్ సంప్రదాయాలతో సమ్మక్క పగిడిద్దరాజుల కళ్యాణ మహొత్సవం జరిగింది చిరు మళ్ల పుట్టు గద్దెల సాక్షిగా తరాల నాటి తిప్ప చెట్టు కింద ఆదినాటి ఆదివాసీ వాయిద్యాలు డమరుకం శంఖం,అక్కుమ్, డోలి శబ్దాలతో చిరుమళ్ళ లో జరిగిన సమ్మక్క కళ్యాణ మహొత్సవం 5 రాష్ట్రాల ఆదివాసీలకు కనువిందు చేసింది. కళ్యాణానికి ముందుగా తెల్లవారుజామున చందా గోవర్ధన్ మార్గ నిర్దేశణలో కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ నేతృత్వంలో చందా ప్రశాంత్ మైపతి తరుణ్, చందా మధు, చందా ప్రదీప్ కొమరం నరేష్, చందా శ్రీనివాస్. పోలేవైనా ప్రేమ కుమార్ తదితరులు సమ్మక్క తల్లిని కుంకుమ భరణి రూపంలో తల్లిని ఎదురు వనం సాక్షిగా తోలుకొని చిరుగా చిరు మల్ల గద్దెల వరకు ఆదివాసీ కోయత్తుర్ సంప్రదాయాలతో చేర్చారు, పెళ్లి కొడుకు తరుపు పగిడిద్దరాజు పర్షిక వంశస్థులు పర్షిక మల్లికార్జున్ శకుంతల లు కూర్చున్నారు సమ్మక్క తల్లి తరఫున చందా వంశస్థులు చందా బిక్షపతి నాగలక్ష్మిలు పెళ్లి వేదికపై కూర్చున్నారు. వీరితోపాటు బాల కుమారుని వంశస్థులు చుంచు వెంకటయ్య ఆదిలక్ష్మి ఇరువైపులా వడ్డెలు దేవరబాలలు అదేవిధంగా ఈ కళ్యాణ ఘట్టాలకు విచ్చేసినటువంటి పూజనీయులు మహా చండిక ఉపాసకులు డాక్టర్ హరికృష్ణ గురూజీ రచ్చకోట జంగు బాయ్ ఉపాసకులు పంద్రం జాలిష్ రావ్ మహారాజ్ తోపాటు ఆదివాసి స్వాములు పూజారులు దేవరబాలలు వడ్డెలు పేరంటాళ్లు, కలిసి సమ్మక్క పగిడిద్ద రాజుల గట్టు కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు లోక కళ్యాణం కోసం తలపెట్టినటువంటి సమ్మక్క కళ్యాణం ఆదివాసిల్లో ఆధ్యాత్మిక చింతనను పెంచడంతోపాటు, యువతను క్రమశిక్షణ తోడ్పడుతుందని తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తారని ఈ సందర్భంగా ఆధార్ సొసైటీ పెద్దలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆధార్ సొసైటీ పెద్దలు కురుసం సీతారాములు ముక్తి భాస్కరరావు, ఆదివాసి మహిళా శక్తి రాష్ట్ర నాయకురాలు శ్రీమతి ఈక సులోచన కుంద్రు సుధారాణి, జజ్జరి మమత, మరియు అనేక మంది ఆదివాసి ఉద్యోగులు విజయవంతం చేయడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి 9 తెగల సమన్వయకర్త పుణ్యం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన ఆదివాసి కోయతుర్ తెగ సంస్కృతి సంప్రదాయాలను, వేల్పుల సంస్కృతిని పరిరక్షించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుందని, ఇప్పటికే చాలాసార్లుగా చారిత్రక నేపథ్యం ఉన్నటువంటి చిరు మల్ల క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి, నిధులు కేటాయంచాలి అని నివేదికలు ఇచ్చామని అన్నారు. ఈసారితాత్కాలిక వసతులు ఏర్పాటు చేసిన ప్పటికీ, వేల్పులు తరలి రావడానికి కావలసిన ఆర్థిక సహాయం ప్రభుత్వ నుంచి లభించలేదు, వేల్పుల అనుకున్న స్థాయిలో కాలేదని కానీ కళ్యాణానికి వేలాదిగా భక్తులు రావడాన్ని గుర్తించైనా శాశ్వత నిర్మాణాలు, కళ్యాణ వేదిక అన్నదాన సత్రం దీక్ష బాల శిబిరం, శానిటేషన్, టాయిలెట్స్ లేక పోవడం వలన భక్తులు అసౌకర్యానికి గురి అయ్యారు అన్నారు భవిష్యత్తులో ప్రభుత్వ చొరువ తీసుకొని చిరుమళ్ళ జాతర రెండవ అతిపెద్ద జాతరగ జరుపాలన అన్నారు.





## మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**సైదాపూర్, ఫిబ్రవరి14**
మండలంలోని గుజ్జులపల్లి గ్రామంలో 26-2-2025 బుధవారం మహా శివరాత్రి జాతర పురస్కారించుకొని బిసి సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ యూత్ అధ్యక్షుడు మాధం శ్రీనివాస్,హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు శివారెడ్డి,పల్లె భాస్కర్ రెడ్డి,అజయ్,చెరుకు శ్రీనివాస్,మండల మాజీ యూత్ అధ్యక్షులు అసరి రఘు,రాజేష్,పవన్ కమిటీ సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ బియ్యాని పట్టుకున్న పోలీసులు

**31 క్వింటలు బియ్యం స్వాధీనం**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14**



శుక్రవారం నాడు సూరారం గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వచేసి ఉన్నాయనె సమాచారం మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ విటల్,కానిస్టేబుల్ రాజు, హెూంగార్డ్ వీరస్వామి వెళ్లి తనిఖీ చేయగా సూరారం గ్రామ చర్చి పక్కకు దాదాపు 31 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యం బస్తాలు ఉండగా ఈ బస్తాల ప్రక్కనే నర్రావుల ఆంజనేయులు తండ్రి మల్లయ్య వయసు 25 సంవత్సరాలు వృత్తి గంగిరెద్దుల, గ్రామం కొప్పూర్ మండలం భీమదేవరపల్లి తను గ్రామ ప్రజల వద్ద నుండి పది రూపాయల కిలో చొప్పున పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వాటిని తిరిగి కిలో 16 రూపాయలు చొప్పున కోళ్ల ఫారాలకు అమ్ముతున్నానని తెలుపగా నర్రావుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ 49,600 అని తెలిపారు.

## వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి

**వ్యవసాయోత్పత్తుల దిగబడులు తగ్గాలి**

**వ్యసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13:** దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తేనే అర్థికవ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, దేశంలోని ప్రజలకు తిండిగింజలకు కొదవ లేకుండా పోతోంది. అలా చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహిం చాల్సి ఉంది. పంటల దిగుబడులు పెంచి, విదేవ్శాల నుంచి దిగుమతులను తగ్గించుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా వ్యవసాయ పంటల దిగుమతతును పూర్తిగా తగ్గించుకుంటేనే మేలు. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలి. మోడీఅధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింత లు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

# సమస్య వుంటే నీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ





**తొలి సమయం హన్మకొండ, ఫిబ్రవరి 14**

విధి నిర్వహణలో గాని లేదా ఏద్కెనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురౌవుతే నీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్బాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని. ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని. ఒత్తిళ్లు అధిగమించేందుకుగాను రోజు కొద్ది సేవు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని, మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వప్న బెన్‌సన్‌లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్ సిబ్బంది, అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్, మధసూధన్,నాగయ్య,అనంతయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు

## 24 కిలోల గంజాయి, రెండు సెలఫోన్లు స్వాధీనం

**తొలి సమయం వరంగల్, ఫిబ్రవరి 14**

చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులను మీల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు, రైల్వే ప్రోటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ ఘరానా దంపతుల నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడిస్తూ ఒడిషా రాష్ట్రానికి చెందిన గొగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గొగిదాస్ (30) వీరూ ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం ఈ దంపతులు గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో నివాసం వుంటున్నారు. కిలాడీ దంపతలు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ దంపతలు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకున్నారు. దీనితో నిందితులు గతంలో ఒడిషాలో పరిచయం వున్న ప్రదీప్ అనే గంజాయి స్మగ్లర్ల వద్ద ఈ దంపతులు గంజాయిని కోనుగొలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబాయి మీదుగా సూరత్‌కు తరలించేవారు. ఇదే తరహాలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్‌కు తరలించారు. ఇదే తరహాలో నిందితులు శుక్రవారం మధాహ్నం కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో




నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరోమార్గంలో ముంబాయి వేళ్ళేందుకు మూడువ ప్లాట్‌ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కల్సి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్‌కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారని మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

# ఢిల్లీలో కేజ్రీవాల్ ఉచిత హామీల చిట్టా అబ్బో..

**- అంతకు మించి అన్నట్లు బిజెపి హామీల చిట్టా**

**- అధికారంకోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి - ఖజానాను దివాళా తీసేలా సిఎంల పాలన**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** ఢిల్లీ సిఎంగా ఉన్న సమయంలో కేజ్రీవాల్ఉచిత పథకాల పేరుతో పంపదేరం సాగించారు. అందుకే తనకు తిరుగులేదని నిరూపించారు. పంజాబ్‌లో కూడా ఇదే ఎత్తుగడతో అధికారం దక్కించుకున్నారు. తనకు తిరుగులేదనుకున్న కేజ్రీవాల్ తన ఇంటిని అద్దాలమేడగా తీర్చి దిద్దుకున్నారు. తనకు తిరుగు లేదని, బటన్ నొక్కడం వల్ల ప్రజలంతా తనకే ఓటేస్తారని ఎపిలో జగన్ కూడా నమ్మారు. అందుకే విశాఖ రుషికొండలో అత్యాధునిక సౌధాలు నిర్మించుకున్నారు. మళ్లీ తానే సిఎంను అవుతానని, విశాఖ నుంచి పాలిస్తానని ప్రకటించుకున్నారు. ప్రజలు ఓడించారు.. లేకుంటే ఎపి మరింత దోపిడీకి గుయ్యేది. తెలంగాణలో కూడా ఇలాగే కెసిఆర్ ఓడిపోయి ఫామ్‌హౌజ్÷-కే పరిమితం అయ్యారు. ఉచిత పథకాలతో ప్రజలనుమచ్చిక చేసుకుని, అభివృద్ధిని అటకెక్కించిన ఈ ముగ్గురు నేతలు వరుసగా పరాజయం పొందారు. ఈ ముగ్గురి దారి ఒకటేనని ఇప్పుడు అర్థం చేసుకోవచ్చు. ముగ్గురూ అధికారం కోసం అనేక పథకాలు ప్రకటించారు. అభివృద్ధిని దారి మళ్లించారు. ప్రజలను నమ్మించి నట్టేముంచారనడం లో సందేహం లేదు. వీరి కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీసాయి. ఇకపోతే ఢిల్లీ బడ్జెట్ రూ. 76 వేల కోట్లు అయితే ,అందులో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెట్ లోటు ఏర్పడుతుందని లెక్కలు తేలాయి. పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజీవ్రాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలను కురిపించారు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని మొన్నటి ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీలు ప్రకటించారంటే.. ఆయన అధికార కండూతి ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కేజీవ్రాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 2024-25లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా ఉచితాలతో సాగుతున్నాయి. రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదన్న ధోరణిలో అధికారమే అంతిమ లక్ష్యంగా పార్టీలు ఎజెండాలు ప్రకటించుకుంటున్నాయి. కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత సవ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతా నికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించినట్లు లెక్కలు చెబుతున్నాయి. కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందించడాన్ని మానుకోవాలి. నిజానికి ఉచితాలను అమలు చేస్తున్న పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు పన్నుల రూపంలో తిరిగి ప్రజల జేబులు కొడుతున్నాయి. ఈ దుర్మార్గాన్ని సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఉచితాల వల్ల జరిగే భారీ వ్యయాన్ని భరించేందుకు ఆర్థిక లోటు లక్ష్యాలను, పెట్టుబడి, రెవిన్యూ వ్యయాలను, మౌలిక సదుపాయాల కు పెట్టే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం సవరించాల్సి వస్తోంది. సబ్సిడీల వల్ల కొన్ని సందర్భాల్లో పెట్టిన ఖర్చు తిరిగి వస్తుంది. కాని ఉచితాలు ఎప్పటికీ తిరిగి రావు. ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ సేవలు అందించడాన్ని అభివృద్ధికి ససూచికలుగా చూడాలి.

# ఉచిత పథకాలపై కనువిప్ప కలిగేనా ?

**తొలి సమయం హైదరాబాద్,**

ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాస్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చిరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101